# 7

# “తండ్రి వలె, కుమారుని వలె”?

## (మత్తయి 5:9)

పరిశుద్ధ గ్రంథముకున్న అద్భుత లక్షణాలలో దాని వైవిధ్యం మరియు తాజాతనం ఒకటి, అది ఎప్పటికప్పుడు నూతనముగా, ఏ తరమువారికైనా అన్వయించదగినదిగా ఉంటుంది. మన తరము వారికి అవసరమగు వాక్య భాగములలో ఇదే ప్రధానమైనది. “సమాధానపరచు వారు ధన్యులు, వారు దేవుని కుమారులనబడుదురు” (మత్తయి 5:9)? ఈ వాక్య భాగం ఎప్పుడు చదువబడిందన్న విషయాన్ని పక్కనబెడితే,[1] క్రొత్తవారు క్రొత్తవారిని చంపుతున్నారు, పొరుగువారు పొరుగువారిని చంపుతున్నారు, సోదరులు, సోదరులనే చంపుతున్నారు. మత ద్వేషకులు ఒకరినొకరు దూషించుకుంటున్నారు. ఒక దేశం మరో దేశం మీదికి కాలుదువ్వుతుంది.[2] ఈ ద్వేషకులు, పోరాటముల మధ్య ఈ ధన్యత ఒక చల్లని పిల్లగాలివలె వీస్తుంది. “సమాధానపరచువారు ధన్యులు వారు దేవుని కుమారులనబడుదురు.”

కొన్ని ధన్యతలు సంతోషమునకు ఏ విధంగా సంబంధించియుంటాయన్న విషయం చూడగానే స్పష్టం కాదు గాని, ఈ ధన్యతకు సంబంధించి కొంత సమస్య ఉంది. ద్వేషం, శత్రువులు, చెడుతనం ఉన్న ఈ లోకంలో సంతోషంగా ఉండడం కష్టం కానీ, సమాధానమును పంచువారు మాత్రం సంతోషంగా ఉంటారు. దీని గురించి ఆలోచించండి. సంతోషంగానుండే వారు త్వరగా కోపపడతారా? యితరులను బాధపెడతారా? పోట్లాటలకు దిగుతారా? ఇటువంటి ప్రజలు తమకు దుఃఖాన్ని తెచ్చుకుంటారు. అయితే వారు తన ద్వారా ఇతరులకు దుఃఖాన్ని కలిగించడం ద్వారా “సంతోషాన్ని” పొందుతారు. అయితే, సాత్వికులు, దయగలవారు, ఇతరులను ప్రేమించువారు, సమాధానాన్ని కాంక్షించేవారు, తమ ఇళ్ళలో, సంఘములో, పొరుగు వారితో, స్నేహితులతో సమాధానాన్ని పంచేవారి సంగతి ఏమిటి? ఎవరు సంతోషంగా ఉంటారో మీకు తెలుసు – ఆత్మ ఫలములో సంతోషము, సమాధానము కలిపి చెప్పబడ్డాయి. వాటికి ముందు ప్రేమ ఉంది (గలతీయులకు 5:22).

మన వాక్యభాగం గురించిన అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇయ్యబడాలి. సమాధాన కర్తలకు ఉన్న ప్రత్యేకత ఏమిటి? “దేవుని కుమారులు” అంటే ఎవరు? ఈ ఏడవ ధన్యతను గురించిన అధ్యయనం మిగిలిన ధన్యతల అధ్యయనముల కంటే కొంచెం భిన్నముగా ఉంటుంది. మొదటిగా మనం ధన్యత యొక్క చివరి భాగం, “వారు దేవుని కుమారులనబడుదురు” అన్న మాటను చూద్దాము (వాగ్దానం). తరువాత ధన్యతలోని మొదటి భాగం, “సమాధానపరచువారు ధన్యులు” (అర్హత) అన్న మాటను చూద్దాము. తద్వారా మత్తయి 5:9 వాక్యాన్ని ఈ కాలపు మన జీవితాలకు అన్వయించుకుందాము.

### “వారు దేవుని కుమారులనబడుదురు.”

అన్ని ధన్యతల వలెనే. సమాధాన పరచువారి యొక్క సంతోషం, ఆశీర్వాదం, ధన్యత యొక్క మూలము ఆ ధన్యత యొక్క వాగ్దానములోనే ఉంది, “వారు దేవుని కుమారులనబడుదురు.”

"వారు దేవుని పిల్లలనబడుదురు" అని KJVలో ఉంది. ఇక్కడ వాడబడిన "పిల్లలు" అను పదం కుమారుడు (*huios*) అన్న గ్రీకు పదం యొక్క బహువచన రూపం. ఇక్కడ వాడబడిన పదం పురుషులు, స్త్రీలు ఇద్దరినీ, అలాగే దేవుని కుమారులు, కుమార్తెలనిద్దరినీ సూచిస్తున్నది.[3] దేవుని కుమారులు, కుమార్తెలుగా, రారాజుని కుమారులు, కుమార్తెలుగా, సృష్టికర్త యొక్క కుమారులు, కుమార్తెలుగా మనలను ఆశీర్వదిస్తున్న ఈ వాగ్దానం ఎంత గొప్పది!

ఈ వాగ్దానం ఎంతో ప్రోత్సాహకరమైనది. అయితే, "దేవుని కుమారులు" అన్న మాట యొక్క అర్థాన్ని మనం గ్రహించాలి. "... యొక్క కుమారుడు" అన్నది హెబ్రీ భావార్థము. దీనికి "... యొక్క స్వభావమును అందిపుచ్చుకున్నవాడు" అని అర్థము. బర్నబా "హెచ్చరిక పుత్రుడు" అని పిలువబడ్డాడు (అపొస్తలుల కార్యములు 4:36). ఎందుకంటే ఇతరులను ఆదరించడం అతని స్వభావం: "తండ్రిలాగా," "కొడుకులాగా" అనే పదాలు మనకు వాడుకలోనున్నాయి. దేవుని పిల్లలముగా ఇదే మన సవాలు (చూడు మత్తయి 5:48). మన వాక్య భాగంలో చెప్పబడిన "దేవుని కుమారులు" అన్న పదం సమాధానపరచువారిగా దేవుని స్వభావాన్ని అందిపుచ్చుకున్న వారిని సూచిస్తుంది.

## దైవిక సమాధానకర్త

"యెహోవాకు అసహ్యమైనవి ఆరు గలవు, ఏడును ఆయనకు హేయములు" అని సామెతలు 16:16-19లో చూస్తున్నాం. వాటిలో ఏడువది "అన్నదమ్ములతో జగడములు పుట్టించడం." దేవునికి జగడములు అంటే అసహ్యం. ఆయనకు ప్రేమ అంటే ఇష్టం. ఆయన "సమాధానమునకు దేవుడు" (రోమీయులకు 15:33) అని చెప్పబడ్డాడు. ఆయన సృజించిన ఈ లోకములోకి పాపము మరియు మరణం రానంత వరకు లోకమందంతటా సమాధానం యుండేది. ఈ లోకంలో తిరిగి సమాధానాన్ని పునరుద్ధరించడానికి దేవుడు తన "అద్వితీయ కుమారుని" పాప భూయిష్టమైన లోకములోనికి పంపించాడు (చూడు యోహాను 3:16).

దేవుడు ఎంతగా సమాధానాన్ని కోరుకుంటున్నాడో తెలుసుకోవడానికి మనమాయన కుమారుడైన క్రీస్తుని చూడాలి (చూడు యోహాను 14:9). క్రీస్తు "సమాధాన అధిపతి" అని ముందే ప్రవచనం చెప్పబడింది (యెషయా 9:6). ఆయన జన్మించినప్పుడు మనుష్యులకు భూమిమీద సమాధానము కలుగును (లూకా 2:14) అని దేవదూతలు ప్రకటించారు. ఆయన చనిపోకముందు "శాంతి మీకునుగ్రహించి వెళ్ళుచున్నాను; నా శాంతినే మీకను గ్రహించుచున్నాను" (యోహాను 14:27ఎ) అని తన శిష్యులతో అన్నాడు. తన మరణం ద్వారా ఆయన యూదులకు (సమీపస్థులు) మరియు అన్యులకు (దూరముగానున్నావారు) సమాధానమును ఇచ్చారు (ఎఫెసీయులకు 2:16, 17; చూడు కొలొస్సయులకు 1:20).

## మన తండ్రిని అనుకరించుట

నీవు నేను దేవుని వలే యేసు ప్రభుని వలె ఉండుటకు సవాలు చేయబడుతున్నాము. "అందరితో సమాధానము కలిగియుండుటకు ప్రయత్నించుడి" (హెబ్రీయులకు 12:14; చూడు 2 తిమోతి 2:22); "కాబట్టి సమాధానమును, పరస్పర క్షేమాభివృద్ధిని కలుగజేయు వాటినే ఆసక్తితో అనుసరింతము" (రోమీయులకు 14:19).

మనము సమాధానమును అనుసరించువారముగా ఉంటే, మనం "దేవుని కుమారులమని"

పిలువబడతాము. Hugo McCord ఈ విధంగా వ్రాస్తున్నాడు,

> దేవుడు మనుష్యులను సృజించినప్పుడు అందరూ "దేవుని కుమారులే" (ఆదికాండము 6:2; లూకా 3:38) కానీ, సాతానుడి మాయోపాయములో పడి, "తమ ప్రధానత్వమును నిలుపుకొనలేకపోయిన" కొందరు దేవదూతలవలె (యూదా 6) వారు ఇప్పుడు దైవికపరముగా సాతానుని పిల్లలుగా పిలువబడుతున్నారు (యోహాను 8:44; అపొస్తలుల కార్యములు 13:10).[4]

కాబట్టి మనం సమాధానపరుచువారమయితే, మనం "దేవుని కుమారులమని" పిలువబడతాము.

దేవుని కుమారులమని మనలను ఎవరు పిలుస్తారు? కొన్నిసార్లు యితరులు పిలుస్తారు. ఇద్దరు సోదరుల మధ్య సంధికి మనం యత్నించినప్పుడు లేదా ఒక ఇంటిలో సమాధానమును పునరుద్ధరించుటకు ప్రయత్నించుటకు వారికి మనయెడల కృతజ్ఞతా భావం ఉంటుంది. ఇటువంటి భావం ఎల్లప్పుడూ ఉండదన్న విషయాన్ని మనం గమనించాలి. కొన్నిసార్లు సంధి చేయుటకు మనం చేసే ప్రయత్నాలు అభినందించబడవు. పోలీసు అధికారులు, పరిష్కరిస్తున్న సమస్యలు ఎక్కువగా గృహసంబంధమైనదే అని వారు తెలియజేస్తున్నారు. ఉదాహరణకు, ఒక వ్యక్తి తన భార్యను కొట్టినట్టయితే, అతడు, అతడి భార్య పోలిసుల సహాయం తీసు కుంటారు. అదేవిధంగా, ఒక్కోసారి మనం చేసే సంధి ప్రయత్నాలు మనకే బెడిసి కొడతాయి. అంతేగాక ఇద్దరి మధ్య గొడవను తీర్చుటలో ఎవరో ఒకరి వర్గంవైపు మాట్లాడవలసిన పరిస్థితి రావచ్చు. అలాంటప్పుడు అందుకు మనం నిరాకరిస్తే, ఇద్దరూ మన మీద దాడి చేయవచ్చు. అందుకనే సమాధానపరచువారిగా ప్రజలు మనలను ఎల్లప్పుడూ దేవుని కుమారులని పిలువరు. అయితే, ఎవరు సమాధానకర్తలను దేవుని కుమారులు అని పిలుస్తారు? దేవుడు పిలుస్తాడు. తన పిల్లలుగా సమాధానపరచువారిని ఆయన గుర్తిస్తాడు.

దేవుని పిల్లలముగా ఉండుట అంటే, కేవలం సమాధానపరచువారముగా ఉండడమే కాదు. మనమీ లోకంలో సమాధానమును నెలకొల్పుటకు తీవ్రంగా ప్రయత్నించినంత మాత్రానే మనం దేవుని పిల్లలమై పోతామని ప్రభువు చెప్పడం లేదు. దేవుని కుటుంబములో చేర్చబడకుండా, మనం దేవుని పిల్లలమై పోము. ఆయన కుటుంబములో చేర్చబడాలంటే, మనం ఆ కుటుంబములో "జన్మించాలి" "మనం నీటి మూలముగా, ఆత్మమూలముగా జన్మిస్తాం" (చూడు యోహాను 3:3, 5). "సత్యమునకు విధేయులగుట చేత" మనం జన్మిస్తాము (చూడు 1 పేతురు 1:22). విశ్వాసము, యేసునందు నమ్మకము, బాప్తిస్మము వంటివన్నీ విధేయతలో భాగము. "*యేసు క్రీస్తునందు మీరందరు విశ్వాసమువలన* దేవుని కుమారలైయున్నారు. క్రీస్తులోనికి *బాప్తిస్మము పొందిన* మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతీయులకు 3:26, 27; నొక్కి చెప్పింది నాది) అని పౌలు వ్రాస్తున్నాడు. వినయ విధేయతలతో మనమాయన దగ్గరకు వచ్చినట్టయితే, ఆయన మనలను తన "మందిరములోనికి" అనగా ఆయన "కుటుంబంలోనికి" చేర్చుతాడు (అపొస్తలుల కార్యములు 2:47; KJV), (చూడు 1 తిమోతి 3:15; "కుటుంబం"; McCord). క్రైస్తవులుగా అగుటకు మనము ఏం చేయాలని ఆయన ఆజ్ఞాపిస్తున్నాడో దానిని చేయకపోయినట్టయితే, మనమాయన కుమారులము, కమార్తెలము కాలేము.

సమాధానపరచువారు "దేవుని కుమారులని" *ఎప్పుడు* పిలువబడతారు? ఈ వాగ్దాన

నెరవేర్పు ఈ లోకములో పాక్షికముగా, రాబోయే జీవితములో సంపూర్తిగా నెరవేరుతుందని మరోసారి చెప్తున్నాను. ఈ జీవితం గురించి పౌలు క్రైస్తవులతో యిలా చెప్తున్నాడు, "మరియు *మీరు* కుమారులైయున్నందున, తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములోనికి పంపెను" (గలతీయులకు 4:6; నొక్కి చెప్పింది నాది).[5] ఒక విధంగా చూస్తే, మనం దేవుని కుమారులమే. కానీ, "కుమారులమని పిలువబడే" విధానం మాత్రం పరలోకంలో మనం తండ్రితో యున్నప్పుడే సంపూర్తియగుతుంది. పౌలు "ప్రత్యక్షము కాబోవు మహిమ" గురించి మరియు "దత్తపుత్రత్వముకొరకు కనిపెట్టడము" గురించి వ్రాస్తున్నాడు (రోమీయులకు 8:18, 23; 19 వచనం కూడా చూడు).[6] పరలోకంలో దేవుని ప్రజల స్థితి గురించి ప్రభువు వివరిస్తూ, వారికి మరణము యుండదని, ఎందుకంటే వారు, "దేవదూతలతో సమానులును, దేవుని కుమారులైయుందురని" అయన వివరిస్తున్నారు (లూకా 20:36). ఈ వాగ్దానపు నెరవేర్పు ఇక్కడయినా, పరలోకంలోనయినా ఆయన మనకిచ్చిన వాగ్దానమును గురించి ఆలోచిస్తే ఎంతో ఉత్సాహముగా, ప్రోత్సాహముగా ఉంటుంది. తన పిల్లలముగా దేవుడు మనలను గుర్తించబోతున్నాడు.

### "సమాధాన పరచువారు ధన్యులు ..."

ఈ వాగ్దానాన్ని చూపిన తరువాత, సమాధాన పరచుటకు గల అర్హత, అవసరతను నెరవేర్చవలెనన్న ఆశను మనం మరింతగా పెంచుకోవాలి. సమాధానపరచడమంటే ఏమిటి? సమాధానపరచువారు అను పదం *eirenopoios* అను గ్రీకు పదంనుండి వచ్చింది. ఇది "సమాధానం" (*eirene*) మరియు "చేయడం" (*poieo)* అను పదముల కలయిక. ఇటువంటి పద ప్రయోగం క్రొత్త నిబంధనలో ఎన్నోమార్లు కనబడుతుంది.[7] కానీ, "సమాధానం" (*eirene*) అను పదం మాత్రం దాదాపుగా ఎనభైసార్లు కనబడుతుంది.[8] *Eirene* అను పదం "సామరస్యముతో కూడిన సంబంధములు" మరియు దాని ఫలితంగా వచ్చే "విశ్రాంతి, సంతృప్తి అను భావములను" సూచిస్తుంది. దీనికి ఇవ్వబడిన హెబ్రీ పదం *shalom*.[9] *Shalom* గురించి William Barclay ఈ విధంగా వ్రాస్తున్నాడు,

> హెబ్రీ భాషలో *సమాధానమంటే,* కేవలం ప్రతికూల అర్థము కాదు. అలా అని ఏ సమస్యలేదని కాదు. హెబ్రీ భాషలో సమాధానమంటే, ఒక వ్యక్తి యొక్క ఉన్నత క్షేమమును అపేక్షించడం. తూర్పు దేశములో ఒకరినొకరు *సలాము* అని పలుకరించుకుంటారు. ఇది కూడా అదే పదము. అంటే, ఈ పలకరింపునకు అవతలి వ్యక్తిలో ఏ చెడూ ఉండకూడదన్న అర్థం మాత్రమేగాని, అవతలి వ్యక్తిలో అంతా మంచే జరగాలని వీరు కోరుకుంటున్నారని అర్థం.[10]

"సమాధానపరచువారు" అన్న పదంలో "సమాధానం" అనే పదం ముఖ్యమైనది. అయితే పరచువారు అన్న మాటకు విపరీతార్థాలు వెదకకండి. ఏడవ ధన్యత విభిన్నమైనది. కొన్ని ధన్యతలలు ప్రాధాన్యత వైఖరికి ఇయ్యబడగా, మరి కొన్ని ధన్యతలలో ప్రాధాన్యత వైఖరి మరియు కార్యమునకు ఇయ్యబడింది. కానీ, ఈ ధన్యతలో ప్రాధాన్యత కార్యమునకు ఇయ్యబడింది. ఈ ధన్యతలో వైఖరి ప్రాధాన్యముగలదే గాని, మన వాక్యభాగంలో దేవుని వాగ్దానం సమాధానమును వెంటాడు వారికే ఇయ్యబడింది. సమాధాన ప్రియులను (ఇదే కోరుకొనదగినదే) లేదా సమాధానముగా *మాట్లడువారిని* (ఇదే కొన్నిసార్లు అవసరమే) దేవుడు ఆశీర్వదిస్తానని

మాట ఇయ్యలేదు గాని, సమాధానపరచువారిని గురించి ఆయన వాగ్దానం చేశాడు.

"తగులబడి ఏమైనా సరే సమాధానం కావాలి" అన్న విషయాన్ని నమ్మేవారిని దేవుడు ఆశీర్వదిస్తానని ఆయన వాగ్దానం చేయలేదు. కొంతమంది సమాధానకరముగా, సమాధానకారకులుగా కనిపిస్తారు. ఎందుకంటే, వారు తగాదాల జోలికి అస్సలు పోరు. ఎదురుగానున్న పెద్ద సమస్యను ఎదుర్కొని దానికి పరిష్కారం ఆలోచించేకంటే, దాన్ని వదిలించుకుని, దాని దారి అదే చూసుకుంటుందని తమ మానాన తాము ఉండిపోతారు అయితే అలా జరుగదు. ఆ సమస్య మరింత పెద్దదై వారి నెత్తినే పడుతుంది. ఇటువంటి విషయాలలో, ఆయనకు ఆయన వాక్యమునకు నమ్మకముగా ఉండుట కంటే సమాధానమే అధిక ప్రాముఖ్యం అనే వారిని దేవుడు ఏ విధంగాను ఆశీర్వదించడు. "పైనుండి వచ్చు జ్ఞానము పవిత్రమైనది *తరువాత* సమాధానకరమైనది ..." అని యాకోబు వ్రాస్తున్నాడు (యాకోబు 3:17; నొక్కి చెప్పింది నాది).

సమాధానం కొరకు పనిచేసే సమయంలో, ఆ అవసరత యొక్క భవిష్యత్ రూపాన్ని మనం ఆలోచించాలి. మా కూతురు సిండే చిన్నతనంలో నుండగా, తనకు ఎన్నో ఆరోగ్య సమస్యలుండేవి. వాటన్నిటికి మందులు వేసుకుంటుండేది. దాంతో తనకు మందులు అంటేనే అసహ్యం కలిగింది. తన పసి దేహాన్ని గట్టిగా పట్టుకుని బలవంతంగా నోరు తెరచి మందును తన నోట్లో పోయడం నాకిప్పటికీ గుర్తే! (సహజంగానే సగం మందును ఉమ్మివేసేది) "అన్ని విషయాల్లోను సమాధానం" అని అనుకుంటే మేము తనకు బలవంతంగా మందులు వేయకూడదు. ఎందుకంటే తనకు మందులు వేసే సమయంలో మా ఇల్లు రణరంగంగా మారిపోయేది. ఇంటిలో సమాధానముండేదికాదు. కానీ మేము తన భవిష్యత్ రూపాన్ని ఆలోచించి, రాబోయే రోజుల్లో తను ఆరోగ్యంగా ఉండాలని ఆలోచించి మేము జాగ్రత్తపడ్డాము.[11] అలాగే, దేవున్ని ఘనపరచే సమాధానము కొరకు మనం భవిష్యత్తును చూడాలి.

సమస్యలు మనకు కష్టముగా ఉన్నాగానీ, వాటిని ఎదుర్కొని, వాటితో పోరాడాలి. "అవసరమైయితే, సమాధానకర్త పోరాటములోనికి దిగాలి కానీ, అందులోనే ఆనందించ కూడదు" అని సమాధానపరచువారిని గురించి నా సోదరుడు కాయ్ వ్యాఖ్యానించాడు.[12] తప్పును ఖండించుటలోనూ సమాధానకర్త చూపే ప్రేమ అందరికి అర్థమయ్యేట్టు ఉండాలి (చూడు ఎఫెసీయులకు 4:15).

> సత్య విషయమైన అనుభవ జ్ఞానము వారికి కలుగుటకై, దేవుడొకవేళ ఎదురాడు వారికి మారుమనస్సు దయచేయును; అందువలన సాతాను తన ఇష్టము చొప్పున చెరపట్టిన వీరు వాని యురిలోనుండి తప్పించుకుని మేలుకొనెదరేమో అని, ప్రభువు యొక్క దాసుడు అట్టివారిని సాత్వికముతో శిక్షించుచు, జగడమాడక అందరి యెడల సాధువు గాను, బోధింప సమర్థుడుగాను, కీడును సహించేవాడుగాను ఉండవలెను (2 తిమోతి 2:24–26).

"సమాధానపరచువారు" ఎవరు కాదన్న విషయం పై ఇది కొంత అవగాహనను ఇస్తుంది. అయితే, *దీని అర్థం* ఏమిటి? ఈ పదాన్ని మనం విన్నప్పుడు మన మనసులోనికి అనేకమైన భావములు, దృష్టాంతములు వస్తుంటాయి.[13] తన పిల్లల మధ్య తగువును తీర్చే తల్లి, స్కూలు ఆట స్థలంలో తగాదాను పరిష్కరించే స్కూలు టీచరు, అంతర్జాతీయ శాంతి సదస్సు ఆసీనులైయున్న ప్రముఖులు ... ఇవన్నీ ముఖ్యమైనవే కానీ, సమాధాన పరచడంలోని

అనుకూల అంశాల ప్రాథమిక విషయాలను మన చర్చలో చూద్దాం.

**దేవునితో సమాధానం**

ప్రపంచంలో సమాధానం ఉండాలంటే ముందు హృదయంలో ఉండాలి. దేవునితో సమాధానం కలిగియుంటే హృదయంలో సమాధానం ఉంటుంది. "దుష్టులకు నెమ్మది యుండదని నా దేవుడు సెలవిచ్చుచున్నాడు" అని యెషయా వ్రాస్తున్నాడు (యెషయా 57:21). దేవునితో సమాధానం కలిగియుండాలంటే, మన చిత్తమును దేవుని చిత్తమునకు అప్పగించాలి (చూడు 2 దినవృత్తాంతములు 30:8). మనయందు మనం నమ్మికయుంచడం కంటే యేసునందు నమ్మికయుంచి ఆయన చిత్తమును చేయాలి. "కాబట్టి విశ్వాస మూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము" (రోమీయులకు 5:1) అని పౌలు వ్రాస్తున్నాడు. "అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసు క్రీస్తు వలన మీ హృదయములకును, మీ తలంపులకును కావలియుండును" (ఫిలిప్పీయులకు 4:7).

తరువాతదిగా, సమాధానపరచువారముగా యుండుటకు మనం దేవునితో వ్యక్తిగత సమాధానమును కలిగియుండుటకు మరింత ప్రాధాన్యత నివ్వాలి. ఇతరులను దేవునితో సమాధానపరచుటకు మనం ప్రయత్నించాలి (చూడు 2 కొరింథీయులకు 5:18, 20). సమాధానమును తెచ్చుటకు చేసే ఏ ప్రయత్నమును నేను ఖండించను కానీ, హృదయాలను మార్చని ఏ ప్రయత్నముకూడా శాశ్వత పరిష్కారమునివ్వదు. ఇది మానని, పెద్ద పుండుపై చిన్న బ్యాండేజి వేయడం వంటిది.[14] సమాధానము లేకుండ ఇద్దరి మధ్యనున్న విరోధమును, పోరాటమును ఆపుచేయవచ్చు. భార్య భర్తలిద్దరూ మాటల యుద్ధాన్ని పరస్పర దూషణను ఆపివేసినా గాని, ఆ ఇంటిలో ద్వేషము ఉంటే వారిలో నిజమైన సమాధానం యున్నట్లు కాదు. బాహ్య సమాధానం యుండాలంటే, మొదటిగా అంతరంగ సమాధానం ఉండాలి.

మన అంతరంగములోను, బయట శాశ్వత సమాధానం యుండాలంటే, ప్రజలు దేవునికి తమ జీవితాలను, హృదయాలను సమర్పించుకోవాలి. ఒక వ్యక్తి దేవునికి సమీపస్థుడయ్యే కొద్ది అతడు ఇతరులకు కూడా దగ్గరవుతాడు.[15] ప్రాచీన ప్రపంచంలో యూదులకు, అన్యులకు మధ్య పెద్ద అగాధం యుండేది. కేవలం క్రీస్తు ప్రభువు ద్వారానే అది పూడ్చబడింది. ఎఫెసీయులకు 2లోని ఈ వాక్యాన్ని గమనించండి:

> అయినను మునుపు దూరస్థులైన మీరు [అన్యులు] ఇప్పుడు క్రీస్తుయేసునందు క్రీస్తు రక్తమువలన సమీపస్థులైయున్నారు. ఆయన మన సమాధానమైయుండి మీకును మాకును [యూదులు మరియు అన్యులు] ఉండిన ద్వేషమును, అనగా విధి రూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును, తన శరీరమందు కొట్టివేయుట చేత మధ్యగోడను [మోషే ధర్మశాస్త్రం] పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను. ఇట్లు సంధి చేయుచు, ఈ ఇద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి, తన సిలువవలన ఆ ద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని [యూదులు మరియు అన్యులు] ఏక శరీరముగా చేసి, [ఎఫెసీయులకు 1:22, 23] దేవునితో సమాధాన పరచవలెనని యీలాగు చేసెను గనుక ఆయనయే మనకు సమాధానకారకుడైయున్నాడు. మరియు ఆయన వచ్చి దూరస్థులైన మీకును [అన్యులు] సమీపస్థులైన వారికిని [యూదులు] సమాధాన సువార్తను ప్రకటించెను (ఎఫెసీయులకు 13–17 వచనాలు).

యూదులు మరియు అన్యులకు మధ్య ఉన్న అగాధాన్ని యేసు పూరించినట్లుగానే, ఈ దినాన విరోధముతోనున్న వారికీ ఆయన సమాధానమియ్యగలడు. వారు ఆయన వద్దకు వచ్చి, ఆయన చిత్తమునకు లోబడినట్టయితే వారికి సమాధానమనుగ్రహించబడుతుంది. ఒక సమాధాన కర్తగా ఇతరులను దేవుని యొద్దకు నడిపించడం ప్రాముఖ్యము.

**ఇతరులతో సమాధానము**

దేవునితో సమాధానము కలిగియుండడం, యితరులను దేవునితో సమాధారపరచడము మన మొదటి ప్రాధాన్యతగా ఉండాలి. అయితే సమాధానపరచడమంటే కేవలం ఇదే కాదు. దేవునిలో సమాధానం కలిగియుండడం ఇతరులతో సమాధానముగా జీవించేలా చేస్తుంది. “ఒకరితో ఒకరు సమాధానముగా యుండుడి” అని ప్రభువు చెప్పున్నారు (మార్కు 9:50). “తుదకు, నా సహోదరులారా ... సమాధానముగా ఉండుడి; ప్రేమ, సమాధానములకు కర్తయగు దేవుడు మీకు తోడైయుండును” (2 కొరింథీయులకు 13:11) అని పౌలు వ్రాస్తున్నాడు.

రోమీయులకు 14:19లో పౌలు చెప్తున్న విషయం నాకెంతో ఇష్టమైనది. “కాబట్టి *సమాధానమును, పరస్పర క్షేమాభివృద్ధిని కలుగజేయువాటినే* ఆసక్తితో అనుసరింతుము” (నొక్కి చెప్పింది నాది). సమాధానమును కలుగజేయునవి ఏమిటో పౌలు వివరించలేదు. దీని గురించి అతడు అతని మనస్సులో ఏముందో వాటిని గుర్తించాలని తన పాఠకులనుండి అతడు ఆశిస్తున్నాడు. సమాధానమును కలుగజేసేవి, అలాగే సమాధానమును కలుగజేయనివి ఏమిటో మీ జాబితాలో పేర్కొనవలసినవస్తే, మీ జాబితాలో వేటిని పేర్కొంటారు?[16] మీ జాబితాలో ఇటువంటివి ఉంటాయా:[17]

- ఇతరులను ప్రేమించడం సమధానమును కలుగజేస్తుండగా వారిని పట్టించుకోకపోవడం సమాధానాన్ని చెడగొడుతుంది.
- ఇతరులయందు దయచూపించడం సమాధానమును కలుగజేస్తుండగా, వారి యెడల కఠినంగా ఉండడం సమాధానాన్ని చెడగొడుతుంది.
- ఇతరులకు సహాయం చేయడం సమాధానమును కలుగజేస్తుండగా, వారి అవసరతలు ఎరిగి కూడా పట్టనట్లుండడం సమాధానాన్ని చెడగొడుతుంది.
- మత్తయి 7:12లోని బంగారు ఆజ్ఞను అనుసరించడం సమాధానమును కలుగజేస్తుండగా, యితరులతో ఎలా మెలిగియుండాలన్న ఆలోచనా రహిత్యం సమాధానాన్ని చెడగొడుతుంది.
- సమానత కోసం చేసే ప్రయత్నం సమాధానాన్ని కలుగజేస్తుండగా, అవసరతల తగాదాలు అసమాధానాన్ని కలుగజేస్తాయి.
- ఇతరుల యెడల ప్రేమగా ఉండడం, సన్నిహితంగా ఉండడం సమాధానాన్ని కలుగజేస్తుండగా, ఇతరులయెడల నిర్లక్ష్య ధోరణి దీన్ని చెడగొడుతుంది.
- ఇతరులు బాధపడినప్పుడు లేదా మనం వారిని బాధపెట్టినప్పుడు వారితో మాట్లాడడం సమాధానమును కలుగజేస్తుండగా (చూడు మత్తయి 5:23, 24; 18:15), ఈ విషయంలో తప్పిపోవడం అగాదాన్ని సృష్టిస్తుంది.
- చెడుకు మంచి చేయడం సమాధానాన్ని కల్పిస్తుంది (చూడు రోమీయులకు 12:20,

21) అయితే చెడుకు చెడు చేయడం ద్వేషాన్ని పెంచుతుంది. మన శత్రువులతోను మనం స్నేహంగా ఉండాలి (చూడు మత్తయి 5:25; సామెతలు 16:7).[18]

ఈ జాబితాను తయారు చేస్తుండగా, అన్నిటికంటే ముఖ్యముగా, మనకంటే ఇతరులను గురించి శ్రద్ధ తీసుకోవడమే మొదటి ప్రాధాన్యతగా చూస్తాము. ప్రభువు యొక్క క్లిష్టమైన మాటల్లో ఇది కూడ ఒకటి. "ఎవడైనను నన్ను వెంబడించగోరిన యెడల *తన్నుతాను ఉపేక్షించుకుని, తన సిలువనెత్తుకుని* నన్ను వెంబడింపవలెను" (మత్తయి 16:24; నొక్కి చెప్పింది నాది). D. Martyn Lloyd-Jones యిలా వ్రాస్తున్నాడు,

> మన సమ్యల వివరణను చెప్పాలంటే, అవి మానవీయ దురాశ, వేదన, స్వనీతి, స్వార్థం ... మనం దేన్నయితే ఆశిస్తామో అది మనలను ప్రభావితం చేస్తుంది ... "ఇది ఎలా ప్రభావితం చేస్తుంది? ఇది నాకు ఏం చేస్తుంది?" పోరాటాలకు, తగాదాలకు, అవగాహనా లేమికి, విచారమునకు కారణం మన ఆత్మే. అదే మనలను సమాధాన కాముకులుగా ఉండకూడనట్లు చేస్తుంది.[19]

సమాధానం లేనిచోట మీరు సమస్య మూలాన్ని శోధించినట్టయితే, ఆ సమస్యలోనున్న ఒకరిద్దరిలోనయినా స్వార్థ ప్రియత్వం కనబడుతుంది. వారు ఎందుకలా ఉన్నారంటే, వారు పొంద తగినది వారికి లభించలేదు లేదా వారు వారి మార్గాన్నే అనుసరించాలని ప్రయత్నిస్తుండవచ్చు.

సమాధాన పరచడంలో నిస్వార్థం యొక్క అవసరతను మనం బైబిలులోని ఎన్నో ఉదాహరణలలో చూడగలం. ఉదాహరణకు, అబ్రాహాము లోతుతో "మనం బంధువులము గనుక, నాకును నీకును, నా పశువుల కాపరులకు, నీ పశువుల కాపరులకును కలహముండకూడదు" (ఆదికాండము 13:8) అని అన్నాడు. ఏ స్థలమును నిర్ణయించుకోవాలో ఆ అవకాశం తనకు ఉన్నాగాని, మొదటిగా అది లోతు నిర్ణయానికి ఇచ్చాడు (9–12 వచనాలు). ఇంకా మరెన్నో ఉదాహరణలను చూడగలం. తన ఆస్తికంటే, సమాధానమును ప్రాధాన్యతగా ఎంచుకున్నాడు ఇస్సాకు[20] (చూడు ఆదికాండము 26:17–22). తన స్నేహితుడైన దావీదుకు మరియు తన తండ్రియైన సౌలుకు మధ్య నిస్వార్థముగా సమాధానమునుంచవలెనని యోనాతాను ప్రయత్నించాడు (చూడు 1 సమూయేలు 18:1; 19:2–6; 20:30–33). నిస్వార్థ సమాధానకర్తకు గల అత్యుత్తమ ఉదాహరణగా యేసు ప్రభువని చెప్పవచ్చు. కొలొస్సయులకు 1:20లో యేసు తన "సిలువ రక్తము ద్వారా సంధి చేశాడని" పౌలు చెప్తున్నాడు. సంధి చేయడమనేది సమాధానపర్చడమనే అర్థంగల పదం. ఈ మాట ద్వారా పౌలు యేసు ప్రభువు సమాధాన కర్తయని స్పష్టం చేస్తున్నాడు. ఒక సమాధానకర్తగా, తన హక్కుల గురించి పోరాడడం కంటే, ఈ లోకానికి రావడానికి తన హక్కులను అన్నిటిని విడిచిపెట్టాడు (చూడు ఫిలిప్పీయులకు 2:5–8). దేవునికి మరియు మానవునికి, మానవునికి మరియు మానవునికి సమాధానముంచడానికి ఆయన వచ్చాడు.[21] సమాధానమియ్యడానికి, యేసు ప్రభువు సిలువలో మేకులు సహితం దిగగొట్టించుకున్నాడు. ఆయనే అత్యుత్తమ సమాధాన కర్త, నిస్వార్థ సమాధాన కర్త.

ఇంతవరకు చెప్పబడిన గుణములన్నిటిని మనం కలిగియున్నా, యితరులతో సమాధానముగా జీవించుటకు శాయశక్తులా కృషి చేస్తున్నా, ఇంకను తమలో తాము

సమాధానమును పొందలేకపోతున్నారు. “శక్యమైతే *మీ చేతనైనంత మట్టుకు* సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి” (నొక్కి చెప్పింది నాది) అని రోమీయులకు 12:18లో చూస్తున్నాము. ప్రతి ఒక్కరితోనూ సమాధానముగానుండడం మనకు కష్టం. వారితో మన సంబంధమును కొనసాగించడములో మనవైపు నుంచి మాత్రమే మనం సమాధానముగా నుండుటకు ప్రయత్నించగలం. ఏదేమైనా, సాధ్యమైనంతవరకు “అందరితోనూ సమాధానముగా యుందాము.”

ఇతరులతో సమాధానము కలిగియుండు విషయములో, మరో విషయాన్ని ప్రస్తావించదల్చుతున్నాను. సమాధాన కర్త ఇతరులతో సమాధానముగా జీవించుటకు మాత్రమే కృషి చేయడు గాని, జగడమాడుతున్న వారి మధ్య సమాధానమునకు ప్రయత్నిస్తాడు. తన తోటి హెబ్రీయులు జగడమాడుతుండగా మోషే వారిని విడదీసినట్లు చూస్తాము (నిర్గమకాండము 2:13, 14). సంఘంలోని ఇద్దరు సహోదరులు సమాధానముగా ఉండాలని పౌలు వారిని కోరుతుండడం చూస్తాము (ఫిలిప్పీయులకు 4:2). ఒకవేళ సమయముంటే, ఇంటిలోని సమాధానము గురించి (చూడు సామెతలు 15:17), సంఘంలో సమాధానం గురించి (1 థెస్సలొనీకయులకు 5:13), అలాగే సమాజం, ఈ లోకంలో సమాధానం గురించి చర్చించుదాము.

యితరుల మధ్య సమాధానమును చేయుటకు మనకు మరికొన్ని అదనపు గుణాలు కూడ కావాలి. అందులో తెలివి, జ్ఞానం కూడా ఒకటి (చూడు సామెతలు 25:11; యాకోబు 1:5). కొన్ని సందర్భాలలో నోరు మూసుకుని యుండడమే మనం చేయగల పని.[22] “కట్టెలు లేని యెడల అగ్ని ఆరిపోవును. కొండెగాడు లేని యెడల జగడము చల్లారును” (సామెతలు 26:20) అని సొలొమోను వ్రాస్తున్నాడు. అలాగే మనకు సహనం అవసరం (చూడు 1 థెస్సలొనీకయులకు 5:14). అలాగే బలము, ధైర్యం కూడా కావాలి (చూడు 2 కొరింథీయులకు 5:6; ఎఫెసీయులకు 6:10). అమెరికా సెనేటర్ Hubert Humphrey యిలా అన్నాడు, “జగడమాడుతున్నవారి మధ్య తగువును తీర్చడం, నదిని దాటుటకు జారుడు బండలమీద నడవడం వంటిది. ఇది చాలా కష్టమైనదే కానీ, దాటుటకు వేరే మార్గం లేదు.”[23]

దేవునితో సమాధాన విషయంలోనైనా, ఇతరులతో సమాధాన విషయంలోనైనా, దేవుని సహాయంలేనిదే ఇదేదీ సాధ్యపడదని మనం అర్థంచేసుకోవాలి. సహజసిద్ధంగా, స్వభావ పూర్వకంగా సమాధానముగా ఉండేవారు సమస్యలను పరిష్కరించడంలో దేవుని సహాయం తీసుకోవాలి గాని వాటిని పట్టనట్టు వదిలివేయకూడదు. స్వభావపూర్వకముగా తగాదాలాడేవారు సమాధానం యొక్క అవశ్యకతను గుర్తించి దానిని పొందుటకు దేవుని సహాయం తీసుకోవాలి. ఇంతకుముందు చెప్పినట్లుగానే “సమాధానము ఆత్మ ఫలములలో ఒకటి” (గలతీయులకు 5:22). దేవుని ఆత్మను మరియు ఆయన వాక్యమును మన జీవితాలు పాటించునట్లు (ఎఫెసీయులకు 6:17) ఆధిపత్యమిచ్చినప్పుడే దేవునితోను, ఇతరులతోను మనం సమాధానముగా ఉండగలం.

దేవా, సమాధాన కర్తలముగా, సమాధాన ప్రేమికులుగా మేము తప్పిపోతున్నందుకు మమ్మును క్షమించు. సమాధానమును అడ్డగించే స్వార్థ ప్రియత్వము తీసివేసి, నీ దయను మామీదనుంచు, తద్వారా, మేము సమాధాన హృదయమును కలిగియుండగలము.

తరువాత మేము సమాధానకర్తలముగా ఉండుటకు మాకు సహాయం చేయి. అందరిలోను సమాధానముగా ఉండునట్లు మాకు బలమును, సహనమును, ప్రేమను దయచేయి. యేసు నామములో ఆమేన్.

## ముగింపు

"సమాధాన పరచువారు ధన్యులు, వారు దేవుని కుమారులనబడుదురు." దీనికి వ్యతిరేకంగా చెప్పాలంటే, "జగడమాడువారు శాపగ్రస్తులు, వారు సాతాను కుమారులనబడుదురు."[24] మీరు సమాధానకర్తయేనా? మీరు దేవుని కుమారులేనా? కుమార్తెలేనా? దేవుతోను, యితరులతోను సమాధానముగా ఉంటున్నారా? లేనట్టయితే ఇప్పుడే విశ్వాసముతో, విధేయతతో దేవునివైపు తిరగండి.

---

సూచనలు

[1]Adapted from Don Humphrey, *The Beatitudes* (Burlington, Mass.: Eternity Press, 1969), 60. [2]Adapted from Roberts Wells, "Beatitudes - Their Significance and Meaning" (http:/ / members. tripod.com/~robertwells/Beatitudes.html; Internet; accessed 29 April 2008). [3]"దేవుని కుమార్తె" లేదా "దేవుని కుమార్తెలు" అన్న మాట బైబిలులో కనబడదు. కానీ "కుమారులు" అనే మాట కనబడుతుంది. ఎందుకంటే, పురాతన కాలంలో కుమారులే వారసులు. [4]Hugo McCord, *Happiness Guaranteed* (Murfreesboro, Tenn.: Dehoff Publications, 1956), 51. McCord's quotations are from the KJV. [5]చూడు 1 యోహాను 3:1, 2, ఇది (*teknon* "పిల్లలు") యొక్క బహువచనాన్ని ఉదహరించింది. [6]ఒకవిధంగా మనం ఇదివరకే దత్తత తీయబడి కమారులమని పిలువబడుతున్నాం (రోమీయులకు 8:15), మరోవిధంగా, మనం పరలోకానికి వెళ్ళిన తరువాతనే దత్తత సంపూర్తి చేయబడుతుంది (23 వచనం). దీని గురించిన చర్చ కోసం ట్రూత్ ఫర్‌టుడే (మార్చి 2006): 16–23 "రోమీయులకు, 6" లోని "లివింగ్ బై హోప్"ను చూడండి. [7]ఈ గ్రీకు పదం క్రొత్త నిబంధనలోని మత్తయి 5:9లో మాత్రమే కనబడుతుంది. కానీ ఈ పదం యొక్క క్రియాపదం కొలొస్సయులకు 1:20లో కనబడుతుంది. "సమాధానం చేయుట" అను వాటి గ్రీకు పదాలు యాకోబు 3:18లో కనబడుతాయి. [8]James M. Tolle, *The Beatitudes* (Fullerton, Calif.: Tolle Publications, 1966), 68. [9]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 464. [10]William Barclay, *The Gospel of Matthew*, vol. 1, The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1958), 103.

[11]ఒక చిన్నారి రోగాన్ని నయం చేయడానికి ఇంజక్షను ఇవ్వడము కూడా ఇలాంటి ఉదాహరణే. ఏ చిన్నారి కూడ సూదులు పొడిపించుకోవాలనుకోదు. [12]Coy D. Roper, e-mail correspondence, 13 September 2006. [13]మీరున్న ప్రాంతానికి అణుగుణంగా దీన్ని మలచండి. [14]"సమస్యమీద బ్యాండేజి వేయడం" అని అమెరికాలో అంటారు. [15]ఉదాహరణకు అపొస్తలుడైన పౌలుకు, యజమాని ఫిలేమోను దాసుడైన ఒనేసిము అందరూ ప్రియ సోదరులే (చూడు ఫిలేమోను 1, 16; కొలొస్సయులకు 4:9; 2 పేతురు 3:15). [16]మీరు పాఠాన్ని తరగతిలో బోధిస్తుంటే చర్చకు ఇది మంచి విషయం. [17]Leroy Brownlow's *Some "Do's" and "Don'ts" for the Christian* అనే అధ్యాయం ఉంది (Fort Worth, Tex.: Leroy Brownlow Publications, 1951) 53-57. [18]ఈ ధన్యతలే మనలను నిజంగా దేవుని కుమారులనుగా చేస్తుంది. మత్తయి 5:9ను గురించి 5:43–45 "మంచి వ్యాఖ్యానము"గా పిలువబడుతుంది. మత్తయి 5:45లోని "కుమారులు" అను పదమునకు గ్రీకు పదం 5:9లోని "కుమారులు" అన్న పదమునకు గ్రీకు పదం ఒక్కటే. [19]D. Martyn Lloyd-Jones, *Studies in the Sermon on the Mount,* vol. 1 (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 119, 122. [20]McCord, 47.

[21]ఇక్కడ వాడబడిన "మనిషి" సాధారణ అర్థంలో వాడబడింది. [22]"మీ స్నేహితుడి గురించి ఎవరో మీకు చెడ్డగా చెబితే, దాన్ని మీ స్నేహితుడికి చెబితే మీరు నిజమైన స్నేహితుడు కాదు" (Lloyd-Jones, 124). Amen! [23]Quoted in Robert Schuller, *The Be (Happy) Attitudes* (Waco, Tex.: Word Books, 1985), 169. [24]McCord 46లో నుండి తీసుకోబడింది.